సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

సోమవారం 24 ఫిబ్రవరి 2025 , పేజీలు 04

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


# ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు






కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున రంగంలోకి సీఎం రేవంత్ రెడ్డి - బిజెపి పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

3 లో

# గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్**

స్థానికంగా ఉన్న సోఫీనగర్ లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు గదులను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న మందుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా గురుకుల ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు కల్పించిన మంచి నీటి, తదితర వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డానియల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్ బుద్ధి చెప్పాలి

## -బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి



**భైంసా టౌన్,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచించారు. శనివారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాతున్నాయని, పనులు పేపర్కి పరిమితమవు తున్నాయన్నారు. హామీల నెరవేర్చకపోవడం వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భయపడి కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాల్లో పోటీకి దూరంగా ఉందన్నారు. రుణమాఫీ పేరిట గద్దెనెక్కిన సర్కార్ రైతులకు రుణమాఫీ చేయకుండా అన్యాయం చేసిందన్నారు. ( మిగితా...2లో)

# రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలు లేకే సమస్యలు

- రేషన్ బియ్యం సహా గ్రామాల్లో జరిగే అబివృద్ధి నిదులన్ని కేంద్రానివే - బీఆర్ఎస్లో కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్లో రాహుల్ కుటుంబానికి వత్తాసు - రాష్ట్రంలో బీజేపీ అధికారంలోలేనందునే ఇక్కట్లు -ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి -కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2 లో

# ఆదిలాబాద్లో ఘనంగా కవి సమ్మేళనం

**నిర్మల్,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

కలం స్నేహం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మాన్ గోపాల్ ఆచార్య పిలుపు మేరకు ఆదిలాబాద్ జిల్లా కలం స్నేహం అధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయం లో ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.నిర్మల్ జిల్లా కలం స్నేహం కవులు,గాయకులు పాల్గొని తమ తమ కవితలు, గానంతో అలరింప జేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్యక్షురాలు దేవి ప్రియ జాతీయ కార్యదర్శులు, కవులు కడారి దశరథ్, కొండూరు పోతన్న,పోలీస్ భీమేశ్ గాయకులు తోట గంగాధర్,శనిగారపు నాగరాజు,బన్నీ,అనిల, కవితా రాణి,కవితాగౌడ్, నందిని నాట్య కళాకారిణి చిన్నారి ప్రణవ శ్రీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పాల్గొన్న కవులు కళాకారులకు శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.




## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,

# స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

## – పీ డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్

**మంచిర్యాల ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు ఆదివారం జిల్లా మార్క్స్ భవన్లో పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడారు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందుగా ఇచ్చిన హామీలలో భాగంగానే అధికారంలోకి వచ్చిందని కానీ విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా చోద్యం వస్తుందని దుయ్యపడ్డారు.ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తానని చెప్పి నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కి విద్యార్థులను మోసం చేసిన కీర్తి కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా విద్యార్థుల పై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చెయ్యాలని అదేవిధంగా రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన నిర్వహించి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సికిందర్, కార్తీక్, వంశీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్ బుద్ధి చెప్పాలి

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

అప్పటి ఇప్పటి ప్రభుత్వాల హాయంలో గ్రామపంచాయతీలకు నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ డబ్బులతో రాష్ట్ర మంత్రులు పెత్తనం చేస్తున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ కు అధికారమిచ్చిన పరిపాలన వ్యవహారంలో, దోపిడీలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుల, సకల జనుల మార్పు బిజెపితోనే సాధ్యమన్నారు. రాజ్యాంగం మేధావులను, ఉపాధ్యాయులను, పట్టభద్రులను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు శాసనమండలి ఏర్పాటుచేసి సరియైన గౌరవం ఇచ్చిందన్నారు. ప్రశ్నించే గొంతుక కు ఓటు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయడం లేదని, ఇప్పటివరకు ఐదు డిఏలు అందలేదని, 370 జీవో ద్వారా



ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. 20 వేల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయంటే ప్రభుత్వాల నిర్లక్ష్యం అద్దం పడుతుందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు సంవత్సరాలుగా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల్లో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. బీజేఎల్. పి నేత మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎం. పి. గోడెం నగేష్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై మండి పడ్డారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే బైంసా మున్సిపాలిటీ బిజెపి కైవసం

పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే బైంసా మున్సిపాలిటీని ఖచ్చితంగా కైవసం చేసుకుంటామని, ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలు, ఒక ఎం. పి.స్థానం, ఒక ఎమ్మెల్యే స్థానంతో నాలుగు ఓట్లు మన సొంతం అవుతాయని ఇక ఎన్నికల్లో గెలుపు ఖాయం అవుతుందన్నారు..కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలు లేకే సమస్యలు

## - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

2004లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రాష్ట్ర కౌన్సిల్లో ప్రశ్నించే గొంతుకలు లేకే రాష్ట్రంలోని నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల గురించి చర్చించి పోరాడే ఎమ్మెల్సీలు లేకుండా పోయారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి పట్టణంలోని స్థానిక జగన్నాథ్రావు చౌరస్తాలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు, ప్రైవేటు ఉపాధ్యాయులతో నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేశ్ రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చాయ్ పే చర్చ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కౌన్సిల్లో ప్రశ్నించే అవకాశం మొదటగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీలదేనని అన్నారు. వారు ప్రజలతో పాటు విద్యార్థుల పక్షాన పోరాడాల్సి ఉన్నప్పటికి వారంతా 15 ఏళ్లుగా పాలకులకే వంతపాడుతుతొత్తులుగా మారుతున్నారన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు డీఏలు, పీఆర్సీ, ఇతరాత్రాల అమలు లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర సదుపాయాలను రాష్ట్రంలోని పాలక ప్రభుత్వాలు కల్పించడం లేదన్నారు. మోది పాలనలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 48 గంటల్లో ప్రభుత్వ పరంగా వచ్చేవని ఇచ్చి వారిని సగౌరవంగా రిటైర్మెంట్ చేస్తున్నామన్నారు. నిరుద్యోగుల సమస్యలపై వచ్చిన 20 వేల ధరఖాస్తులు నేటికి పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు కేజీబీవీ ఉద్యోగులు, అంగన్వాడీలు, ఇతర ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ పానలో రాహుల్ కుటుంబానికి వత్తాసు పలుకుతున్నారే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. రెండు పార్టీల దౌర్జన్యంతో ప్రజలు సతమతమవుతున్నారని, ఆ రెండు పార్టీలు దొందుదొందేనన్నారు. తెలంగాణ వచ్చాక ఉన్న మిగులు బడ్జెట్ పూర్తిగా లోటు బడ్జెట్ చేశారన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జాతీయ రహదారులు మినహా ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. రేషన్ బియ్యం మొదలుకుని గ్రామాల్లో జరిగే అభివృద్ధి నిధులన్ని కేంద్రానివేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఆర్థిక



వనరులు ఏవిధంగా సమకూరుస్తారో నేటికి చెప్పడం లేదన్నారు. అధికారం కోసం ఇష్టమున్నట్లు వ్యవహరిస్తు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్నారు.

### చాయ్ పే చర్చాలో గ్రాడ్యుయేట్లు

పోటీ పరీక్షలు రాసే నిరుద్యోగులకు సిద్ధమయ్యే వారికి పరీక్ష ఫీజు మాఫి చేసి, హాల్ టికెట్ చూపిస్తే ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలిలని కాశవేని ప్రణయ్ అనే గ్రాడ్యుయేట్ కోరారు. విద్యార్థుల ఫీజు రియింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల విద్యాసంస్థలు మూత పడే పరిస్థితి నెలకొందని ఇనుముల స్వామి అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఉపాది అవకాశాల దిశగా దృష్టిసారించి పరిశ్రమలు లేని తమకు కొత్త పరిశ్రమలు తేవాలని మదిరె శ్రీనివాస్ కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు ఇన్సూరెన్స్ అవకాశం కల్పించాలని ప్రవళిక కోరారు. ఆరు ఏళ్లుగా రీయింబర్స్మెంట్ లేక విద్యార్థులకు యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలకు వెల్లని దుస్థితి ఉందని సుమన్రావు అన్నారు. భానాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సుదాకర్ కోరారు. రాష్ట్రంలో 8500 కోట్లు రీయింబర్స్ మెంట్ రావాల్సి ఉందని దీనిపై పోరాటం చేస్తామని కేంద్ర మంత్రి సమాదానం ఇచ్చారు. సర్టిఫికెట్ల విషయంలో యాజమాన్యాలు మానవత దృక్పతంతో ఆలోచించాలని రాష్ట్రంలోని నిరుద్యోగుల పక్షాల అసెంబ్లీలో ఏలేటి మహేశ్వర్రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తారని.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కౌన్సిల్లోను మీ అందరి పక్షాన ప్రశ్నించే గొంతుకలు అవుతారని మంత్రి గ్రాడ్యుయెట్లను కోరారు.

### విధ్వంసాలు, హింసల నుంచి ఊరట

దేశంలో ప్రధాని మోది పాలనకు ముందు ఐఏఎస్ ఆక్టివిటీలు, బాంబు పేలుల్లు, తీవ్రవాదంతో విధ్వంసాలు, హింసలు జరిగాయన్నారు. మోది ప్రభుత్వం వచ్చాక సమర్థవంతమైన నీతిపాలన సాగుతుందన్నారు. కాశ్మీర్లో శాంతినెలకొందని, దేశంలో విద్వంసం సృష్టించే పాకిస్తాన్ చిప్పచేతిలో పట్టుకుని బిచ్చమెత్తుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అనచివేశామన్నారు. ప్రపంచ దేశాలన్ని మోది నాయకత్వం కోరుకుంటున్నాయన్నారు. దేశంలో అమెరికా తరహాలో రోడ్లు, ఎరువుల ధరలు పెంచకుండా కొరత లేకుండా మోది చూస్తున్నాడన్నారు. కార్యక్రమంలో బీజేపీ శాసన పక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి,ఎంపీ గేడెం నాగేశ్,మాజి ఎమ్మెల్యే చింతల రాంచంద్రరెడ్డి, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్,నాయకులు ఉపెందర్, మనోజ్, రాజశేఖర్, తదితరులున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

**సోన్, ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని లెఫ్ట్ పోచంపాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించిన, తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ ప్రవేశ పరీక్ష కేంద్రంలో మొత్తం 504 విద్యార్థులు కాగా, పరీక్షకు హాజరైన వారు 486 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 18 మంది



విద్యార్థులు గైరాజరయ్యారని సి ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

# చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్ ,ఫిబ్రవరి 23,సూర్య ప్రధాన వార్తలు**

చాత్తాద సంఘం జిల్లా అడహక్ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడిగా తిరోత్తపు శ్రీనివాస స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఆహరి రవిందర్, కోశాధికారిగా వకులాభరణం మురళి, ఉపాధ్యక్షులుగా గుండన్‌వార్ వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శిగా వేదనూరి కేశవస్వామి, ప్రచార కార్యదర్శిగా



తిరునగరి శ్యామ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం రామానుజ ఫిలాసఫికల్ ఫౌండేషన్ ట్రస్ట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

## - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 27న జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం జన్నారం మండలం రేండ్లగూడ పార్టీ నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశాల్లో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎమ్మెల్సీ నియోజకవర్గం సమన్వయకర్త కాసుల బాలరాజు హాజరయ్యారు. ముందుగా నియోజకవర్గ ఓటర్ల పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 5000 ఓట్లు ఉన్నాయని ఇందులో కచ్చితంగా 3000 ఓట్లు సాధించడం జరుగుతుందని ఆ దిశగా నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. అలాగే ఈనెల 24న మంచిర్యాల్ జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా భారీ ఎత్తున పట్టభద్రులతో పాటు కార్యకర్తలు తరలి వెళ్లాలని కోరారు. అనంతరం మొదటిసారిగా జన్నారం వచ్చిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్, స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, మహమ్మద్ రియాజుద్దీన్, దాముఖ కరుణాకర్, సోహెల్సా ఖాన్, కంటెం శంకర్, మచ్చ శంకరయ్య, సుధాకర్ నాయక్, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు

**దిలావర్పూర్,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 27న జరగనున్న మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.దిలావర్పూర్ మండల వ్యాప్తంగా మొత్తం 529 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా వీరిలో 392 మంది పురుషులు, 137 మహిళలు, ఉన్నారు.టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 43 మంది ఉండగా వీరిలో 27 మంది పురుషులు,16 మంది మహిళలు,ఉన్నారు అధికారులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను గ్రాడ్యుయేట్ చ టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌గా ఎంపిక చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు మండల గ్రామస్థాయి నాయకులు గ్రాడ్యుయేట్,టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లను నేరుగా కలిసి తమ పార్టీల తరపున బరిలో ఉన్న నాయకుడికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రాడ్యుయేట్ ఏమ్మెల్సీ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డి,బిజెపి పార్టీ తరఫున అంజిరెడ్డి చిన్నమైల్, బిఎస్పీ పార్టీ నుండి ప్రసన్న హరికృష్ణ,స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన సర్దార్ రవీందర్ సింగ్‌లు పోటాపోటీగా సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఒకవైపు సామాజిక మాధ్యమాల ద్వారా ఫోన్‌లు,వీడియోల రూపంలో తమ సందేశాలతో హోరెత్తిస్తున్నారు.స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రధాన పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున నేరుగా సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి సోమవారం రోజు నిర్మల్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో గ్రాడ్యుయేట్ , టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు మరోవైపు బీజేపీ కూడా తమ ప్రచారాన్ని ముమ్మరం చేసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ప్రచారం చేయిస్తున్నారు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి మరోవైపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రచారం చేయడంతో ఈ ఎలక్షన్లలో గెలుపొందడం ఇరు పార్టీలకు ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరఫున రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండడంతో తమ గెలుపు లాంచనమే అని కార్యకర్తల భావిస్తుండగా నిరుద్యోగులలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బిజెపి వారు భావిస్తున్నారు బీసీల ప్రాతినిధ్యం నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తేందుకు పట్టభద్రులు తనను ఆదరిస్తారని బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికుమార్ ఆశాభావంతో ఉన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

### - ఎమ్మెల్సీ దండే విఠల్,డిసిసి అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు

**కాగజ్ నగర్, ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులతో ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లిఎమ్మెల్సీ దండే విఠల్,డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ సమావేశం



నిర్వహించి సోమవారం నాడు మంచిర్యాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి (అల్ఫోర్స్) నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారానికి వస్తున్న సందర్భంగా మీరందరూ పట్టభద్రుల సమావేశానికి హాజరై విజయవంతం చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పలువురు ఉన్నారు.

## విద్యావంతులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కౌటాల, సూర్య మేజర్ న్యూస్**

శాసన మండలిలో పట్టభద్రుల గొంతులమవుతం ఎమ్మెల్సీ దండే విఠల్‌కౌటల మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వారి గెలుపులో పాలుపంచుకోవాలని వారికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ శ్రీ దండే విఠల్,జిల్ల పార్టీ అధ్యక్షులు విశ్వప్రసాద్ ప్రచారం చేశారు శాసన మండలిలో కలిసి పట్టభద్రుల పక్షాన నిలుస్తం అని అన్నారు.వారి వెంట మాజీ ఎంపీపీ విశ్వనాథ్. మండల నాయకులు, పలు లువురు యువకులు ఉన్నారు.

## ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు



**వాంకిడి, ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో సంత్ రవిదాస్ గాడ్గే బాబా 149వ జయంతి వేడుకలను భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వచ్ఛత అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన జీవితకాలం సమాజం కోసం పాటుపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో %ఎంఱ% జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్, అంబేద్కర్ సంఘం నాయకలు విజయ్,సందీప్ , ప్రతాప్, రోషన్, చింటూ,రమేష్ ప్రకాష్, ఇంద్రజిత్, భిమరావు , నాగ్ సేన్ ఉప్రే,తదితరులు పాల్గొన్నారు.

## సుర్జాపూర్ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అర్చకులు కోటపల్లి అనీశ్ , నితీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ దాతలు హెచ్ఎం సిలారి ఊర్మిళతో పాటు ఉపాధ్యాయుడు దురిశెట్టి శ్రీనివాస్, గ్రామస్తులు గాజుల గంగాధర్, గోపి రాజ శేఖర్ ల సహకారంతో విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. కార్యక్రమంలో జంగిలి శంకర్, వెంకటరాజు, హరీష్, రాజేందర్ నాయక్, గంగన్న, నరేందర్, కృష్ణ, ఆశన్న, మహ్మద్, చాందీబి , తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కాగజ్నగర్ ,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలోగల ప్రాథమికోన్నత పాఠశాలలో చదివిన 1985, 86 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము ఈ రోజు ఆదివారం రన్ గ్రాండ్ లాడ్జ్ రైల్వే స్టేషన్ రోడ్ కాగజ్ నగర్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో 30 మంది పూర్వ విద్యార్థులు ఐదుగురు టీచర్లు హాజరైనారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆనాడు బోధించిన ఉపాధ్యాయులందరిని సన్మానించి శాలువాతో సత్కరించి మెమోంటోలను ప్రధానం చేసి తదనంతరం వారికి మంచి విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాడు చదివిన ఏడో తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులైన ఆర్. వెంకటయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి బాగు లేనప్పటికీ అతడిని కారులో తీసుకువచ్చి వారిని సన్మానించి సత్కరించడం జరిగింది.ఏడవ తరగతిలో బోధించిన ఉపాధ్యాయులైన వసంతరావు , ప్రసాదరావు , కమలా టీచర్, బాయమ్మ లను కూడా సన్మానించడం జరిగింది.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో హైదరాబాదు నుండి వరంగల్ నుండి



బెంగళూరు నుండి ఆనాడు చదివిన విద్యార్థులందరూ కలిసి తమ,తమ,అనుభవాలను, కష్టాలను,సుఖాలను,చర్చించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సాయంత్రం ఐదు గంటలకు ముగించుకున్నారు.అప్పటి ఏడో తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు చాలామంది రకరకాలైన ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నతమైన స్థానాలను అధిరోహించి చక్కటి జీవనశైలిని అనుభవిస్తున్నారని ఈ మొత్తం కూడా ఉపాధ్యాయులు అందించిన జ్ఞానం వలన సాధ్యమైందని పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులను పొగడుతూ అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తన్నీరు రవి, వెనగంటి శ్రీనివాస్, మోయిస్, బాబా, ముక్తార్లు, స్థానికంగా ఉంటూ అన్ని సౌకర్యాలను చక్కగా ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**లక్ష్మనచాందా,ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో మామిడాడ మండల ప్రధాన కార్యదర్శి నల్ల లింగారెడ్డి,అందే రాజేశ్వర్, చిప్ప ప్రశాంత్, ఎద్దండి నర్సారెడ్డి, పాటుకూరి నర్సారెడ్డి, సుంకరి లింగన్న పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బి జె ఎల్ పి నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అలాగే మండలంలోని లోకల్ వెల్మల్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ధ్వజ, శిఖర ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోన్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అనేకమంది స్వాములు, భక్తులు పూజలు నిర్వహించి, తమ తమ మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సరికెల గంగన్న, నరేష్ ,నర్సారెడ్డి, నరసయ్య, రాజేశ్వర్, సంతోష్, ప్రశాంత్, గంగన్న, సాయన్న,మక్కన్న, అమృత్, రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### కులగణన సర్వే ను పరిశీలించిన

## మండల పంచాయతీ అధికారి

**దిలావర్పూర్ ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను ఆదివారం రోజు మండల పంచాయతీ అధికారి గోవర్ధన్ పరిశీలించారు కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు దిలావర్పూర్ మండల కేంద్రంతో పాటు గుండపల్లి సముందర్ పల్లి గ్రామాలలో కులగణన సర్వే ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు మొదటి దఫా నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారు ఈ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవచ్చని ఆదివారం ఉదయం వరకు దిలావర్పూర్ లో 230 కుటుంబాలు సముందర్ పల్లి గ్రామంలో 101 కుటుంబాలు గుండంపల్లి గ్రామం లో 183 కుటుంబాల వివరాలను సేకరించినట్లు మూడు గ్రామాల పరిధిలో 3528 కుటుంబాలు ఉండగా 514 కుటుంబాల వివరాలను నమోదు చేసినట్లు వారు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలి

## - సింగరేణి ఏరియా జిఎం దేవేందర్

**మందమర్రి,ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని తద్వారా ఒత్తిడి లేని శారీరక మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చునని మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. ఆదివారం డ్రీమ్ యోగ అండ్ ఫిట్ నెస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు జిఎం దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వాలన గావించి, అనంతరం అఖండ జ్యోతి వెలిగించి అతిథులు, నిర్వాహకులు, పోటీదారులతో కలిసి కాగడాతో రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవన తరుణంలో మానసిక ఒత్తిడి పెరుగుతుందని, యోగాతో మనసును కట్టడి చేసినట్లయితే ఉపశమనం పొంది మంచి మార్గం వైపు పయనించవచ్చని అన్నారు. యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకునేందుకు ఏకాగ్రత ఆరోగ్యం లభిస్తుందని, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు యోగా



శిక్షణ కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సింగరేణి సంస్థ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ నిత్యకృత్యం కావాలని కోరారు. ఇట్టి పోటీల్లో రాష్ట్రంలోని 30 జిల్లాల నుండి విచ్చేసిన యోగా సాధకులు 8 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల పైబడిన వారు పోటీల్లో పాల్గొన్న వారిని 14 విభాగాలుగా విభజించి హైదరాబాదు నుండి విచ్చేసిన యోగా నిష్ణాతులైన న్యాయ నిర్ణేతల సమక్షంలో పోటీలను నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో విశేషమైన ప్రాధాన్యం ఉన్నటువంటి 12 శక్తి వంతమైన యోగ భంగిమలతో సమ్మిళితమైన సూర్య నమస్కారాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల అంజనిపుత్ర రియల్ ఎస్టేట్స్ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ యోగా అండ్ ఫిట్ నెస్ సెంటర్ ఫౌండర్ టోర్నమెంట్ నిర్వాహకులు ముల్కల్ల శంకర్, ఆల్ ఇండియా యోగ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ పురోహిత్, తెలంగాణ యోగ అసోసియేషన్ అధ్యక్షులు




ఎస్ రవికుమార్, యోగా థెరపిస్ట్ సత్యరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కనపర్తి రమేష్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, యోగ మాస్టర్లు, బర్ల సదానందం, కొంపెల్లి రమేష్, బడికల సంపత్,మద్ది శంకర్, లయోల కుమార్, ఎగ్గేటి రాజేశ్వరరావు, పోలు సంపత్, ఎగ్గేటి రాజమౌళి, డిఎస్ రావు, ముల్కల్ల సాయి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు బ్యూరో,ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం, పరిశ్రమలు, ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని / సెలవు దినం ఇవ్వడం జరుగుతుందని, ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా టి. జి. సెట్ పరీక్ష

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు బ్యూరో,ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా టి. జి. సెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి. జి. సెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కొరకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం



జరిగిందని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 3 వేల 893 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 98.33 శాతంతో 3 వేల 828 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థుల సౌకర్యాలు త్రాగునీరు, నిరంతర విద్యుత్, పరీక్ష కేంద్రాలలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకునేందుకు వీలుగా ఆర్. టి. సి. ఆధ్వర్యంలో బస్సులు నడిపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో యువకుని మరణం

## - నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం చేయుతనివ్వాలని గ్రామస్తుల విన్నపం

**కుబీర్,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

సిందే చంద్రబాబు గంగాధర్ పటేల్ కుబీర్ గ్రామానికి చెందిన దంపతుల మొదటి కుమారుడు సిందే సంతోష్ పటేల్ వయసు 30 సంవత్సరాలు. తేదీ 16 ఫిబ్రవరి 2025 సాయంత్రము 5 గంటలకు సిద్దూరు నుండి కుబీర్ కు ద్విచక్ర వాహనంపై బయలుదేరగా, కొద్దిసేపట్లోనే మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం జరిగింది. అప్పటికే సంతోష్ పటేల్ యొక్క తల పగిలి రక్తపు మడుగులో ఉన్నట్టు గమనించిన సోదరుడు చరణ్ పటేల్, గ్రామస్తుడు దొంతుల హరీష్ హుటాహుటిన నిజామాబాద్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, మూడు రోజుల తర్వాత తలకు శస్త్ర చికిత్స చేశారు డాక్టర్లు. నిరుపేదలైన తల్లిదండ్రులు కొడుకు గురించి పూర్తి సమాచారం ఎవరు ఇవ్వకపోవడంతో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి నిజామాబాద్ వెళ్లి తనతో పాటు ఎన్‌సిపి రాష్ట్ర ప్రెసిడెంట్ జాదవ్ సునీల్, వడ్నం వినాయక్, సూర్య ప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్ లెక్చరర్స్‌ను ఆసుపత్రిని తీసుకువెళ్లి సంతోష్ పటేల్ యొక్క ఆరోగ్య విషయంపై పూర్తి సమాచారం డాక్టర్ల నుంచి తెలుసుకొని, సోమవారం రోజున హైదరాబాద్ తీసుకువెళ్దాము అనే సందర్భంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు తుది శ్వాస వదిలాడు. చేతికి వచ్చిన కుమారుడు దూరమవ్వడంతో,తల్లిదండ్రుల,భార్య,కుమారుడి అర్థనాధాలు చూసి,గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. నిరుపేదలైన తల్లిదండ్రులకు, భార్య, కుమారుడు ఉన్నందున ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన గురుకుల పరీక్షలు

**కడెం, ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ఆదివారం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించిన 5,6,7,8,9 తరగతుల టీజీసెట్ ప్రవేశ పరీక్షలకు మొత్తం 743 విద్యార్థులకుగాను 718 హాజరైనట్లు 25 మంది గైర్హాజరు అయినట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శకుంతల తెలిపారు. కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించారు. టీజీసెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ శకుంతల వెల్లడించారు.



# బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

**మందమర్రి, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ వంతెనపై బైక్ అదుపు తప్పి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని యాపల్ ఏరియాకు చెందిన యువకుడు షేక్ జిలానీ తన సోదరుడు షేక్ ముగ్దుం తో కలిసి పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్ళి తిరిగి బెల్లంపల్లి లోని బంధువుల ఇంటికి వెళ్తుండగా పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ వంతెనపై అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ నడపడంతో అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో బైక్ నడుపుతున్న షేక్ జిలానీ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కేకే ఓసిపిలో లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వెనుకాల కూర్చున్న మృతుని సోదరుడు షేక్ మగ్దూం తీవ్రంగా గాయపడగా అతన్ని బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# కన్నుల పండుగగా భీమన్న దేవుని జాతర ఉత్సవాలు

**కడెం, ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామంలో భీమన్న దేవుని పండగ,జాతర ఉత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భీమన్న గుట్ట వద్దనున్న భీమన్న ఆలయంలో భీమన్న దేవుని బండారు భాసంతం, కళ్యాణం,జాతర, తదితర పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు శివసారి మంత్రోచ్ఛరణల మధ్య భీమన్న దేవుని పండగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో వివిధ పార్టీల మండల నాయకుల, కడెం, ఖానాపూర్ మండలాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆలయ కమిటీ కి విరాళం అందజేత

ధర్మాజీ పేట్ గ్రామంలో భీమన్న జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ నాయకులు హాజరు అయినారు . ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి ఆలయ కమిటీ కి అన్నదాన కార్యక్రమంకి తమ వంతుగా 2016 రూపాయలని విరాళం గ కాంగ్రెస్ నేతలతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, నాయకులు పడిగేల భూషణ్ , కోల శ్రీనివాస్, జగన్ రెడ్డి , యాదగిరి లింబన్న, గురిజాల శేఖర్ , సత్యం, భీమేష్, రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు పెల్లల పుస్తకావిష్కరణ.

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

సింగరేణి సంస్థలో ఎస్టేట్ ఆఫీసు కార్పొరేట్ కార్యాలయంలో ఎస్టేట్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తూ,కవిగా,రచయిత ఆల్గం సుధాకర్ బొగ్గు పెల్లల కవితా సంపుటిని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చారువాక ట్రస్టులోహాల్లో ఆదివారం పుస్తకావిష్కరణ జరిగింది.సమాజహితమే ప్రధాన ధ్యేయంగా ఈ పుస్తకం తన ఉద్యోగ ప్రస్థానం సింగరేణితో అనుబంధం ప్రముఖ కవులు రచయితలు కార్మికుల కర్షకుల బాధలను ఎంతో చక్కగా వచన సంపుటిలో ఆవిష్కరించుకున్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం లో తమ కుటుంబ సభ్యులు కవులు కళాకారులు బంధువులు అందరి సమక్షంలో బొగ్గు పిల్లలను ఆవిష్కరించుకున్నారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి అధ్యక్షులు దండ నాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ముత్యబోయిన మలయశ్రీ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.వరంగల్ జిల్లాకు చెందిన అరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ పుస్తక సమీక్ష చేసారు.డాక్టర్ శంకర్ ఆత్మీయ అతిథులుగా అరసం అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి,
రంగు రాజేషం హాజరయ్యారు.

